### కాంగ్రెస్ నేత మొహ్మద్ జావేద్ తో

# ఏఐసీసీ మంతనాలు

- పార్టీ కోసం పనిచేసిన వారిని తప్పకుండా తగు రీతిలో గౌరవిస్తామని హామీ ఇచ్చిన కేసీ వేణు గోపాల్
- పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని కోరిన వైనం
- డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, మండల నాయకులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపిన జావేద్



**ఖమ్మం ప్రతినిధి, కెరటం న్యూస్.**

ఖమ్మం అసెంబ్లీ టిక్కెట్ పై ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ను హుటాహుటిన కాంగ్రెస్ అధిష్టానం పిలిపించి చర్చలు జరిపింది. ప్రధానంగా ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వర రావును నిలిపే అవకాశం ఉండడంతో.. ఆయన గెలుపుకు సహకరించాలి.. పార్టీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కేసీ వేణు గోపాల్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్ రావు ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈ రోజు జావేద్ తో ఢిల్లీలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ సముచిత రీతిలో గౌరవిస్తుంది. అందరికీ పార్టీ పదవులను ప్రకటించే సమయంలో మీకు ముందుగా అవకాశం ఇవ్వడం జరుగుతుందని జావేద్ కు హామీ ఇచ్చారు. జావేద్ ను చూడగానే గుర్తించిన కేసీ వేణు గోపాల్.. మీరు ఎన్.ఎస్.యూ.ఐ, యూత్ కాంగ్రెస్, సేవాదళ్. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ లో ఎంతో కీలకంగా పనిచేశారు. మిమ్మల్ని, మీ సేవల్ని పార్టీ ఎప్పటికి గుర్తించుకుంటుంది అని ప్రత్యేకంగా చెప్పడం జరిగింది. డివిజన్ అధ్యక్షులు, డివిజన్ సీనియర్ నాయకులు, వివిధ కమిటీల నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేసీ వేణుగోపాల్ కు జావేద్ చెప్పడం జరిగింది. ఏ నిర్ణయం తీసుకున్న పార్టీ లైన్ లో తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.



### కావ్య హాస్పిటల్స్‌లో

# ఆధునిక వైద్య సేవలు

- కావ్య హాస్పిటల్లో అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇటెలిజేన్సి ఇన్ డయాబెటాలజి, ఎండోక్రైనలజి సేవలు ప్రారంభించిన ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పెరుగుతున్న సాంకేతిక రంగాన్ని అందిపుచ్చు కుంటూ... ఖమ్మం జిల్లా కేంద్రంలోని కావ్య హాస్పిటల్లో అత్యాధునిక పరికరాలతో సులభతరమైన వైద్య సేవలను క్షణాల్లో అందించేందుకు అత్యాధునిక పరికరాలతో రోగులకు వైద్యసేవలు అందిస్తూ... తెలంగాణ రాష్ట్రంలోనే ఉత్తమ వైద్యురాలిగా పలు ప్రశంసలు, అవార్డులు పొందిన ఏకైక మహిళా వైద్యురాలు..డాక్టర్ కావ్యాచంద్ యాలముడి అని, ఆమె వైద్యసేవలు భేష్ అంటూ.. ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ కొనియాడారు. వైద్యరంగ%శీ%లో ఎప్పటికప్పుడు అప్ డేట్ గా ఉంటూనే మెరుగైన వైద్య సేవలను అందిస్తూ.. ఎండోక్రైనాలజి విభాగంలో మంచి పేరు తెచ్చుకున్నారని వారన్నారు.. ప్రస్తుత సమాజంలో ప్రతి మనిషి తన దైనందిత జీవనంలో వత్తిడిలోనూ కాకుండా తగిన ఆరోగ్య జాగ్రత్తలు, ఆహార నియమాలు పాటిస్తే మేలని డాక్టర్ కావ్యా



చంద్ యాలముడి అన్నారు.. ఆరోగ్య పరంగా ఏమైనా సందేహాలు, మధుమేహం పట్ల జాగ్రత్తలు, వాటు ఆహార నియమాలు తదితర అంశాలపై తాను తన హాస్పిటల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమే తెలిపారు..లితొలుత పలు వైద్య పరికరాలను వారు ప్రారంభించారు. తొలి వైద్య పరీక్షను ఎంఎల్సి తాతా మధు స్వయంగా చేయించుకున్నారు. ఈకార్యక్రమంలో కావ్యా హాస్పటల్ చైర్మెన్ రవీందర్ యాలముడి, ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు. జర్నలిస్ట్ జానిపాషా, ప్రసూన పారుపల్లి, రోజారాణి, రాధాకృష్ణ, పిట్టల శ్రీకాంత్, బీ వెంకటేశ్వర రావ్, రబ్బానీ, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.